ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 118
మంగళవారం 29 అక్టోబర్ 2024
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## న్యూజిలాండ్‌తో కీలకం కానున్న వాంఖడే టెస్ట్




07



## చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత

- నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత
- అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు
- అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

06






05

## కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక కేసీఆర్‌వే..

నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు

అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

## గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ



**ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు.**

వదోధర,అక్టోబర్ 28 : గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాతీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు

మిగతా 2 లో

02

### టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

స్పెయిన్ ప్రధానితో రోడ్ షో.. లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ



## సీఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

- బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు
- ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
- సీఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం

**జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది.**



హైదరాబాద్,అక్టోబర్ 28 : సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో

మిగతా 2 లో

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



హైదరాబాద్,అక్టోబర్28 : జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ

మిగతా 2 లో





**2026 వరకు కొనసాగనున్న ప్రక్రియ**

## వచ్చే ఏడాది జనాభా లెక్కలు

- సెన్సెస్ తర్వాత లోక్‌సభ సీట్ల పునర్విభజన
- జనగణనపై కేంద్రం కీలక ప్రకటన
- చివరి సారిగా 2011లో జనాభా లెక్కలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 : దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి

మిగతా 2 లో

## పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్ 28 : రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా

మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి
- నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు

02

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
29 అక్టోబర్
2024





# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

మొదటి పేజీ తరువాయి

ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

### టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
### స్పెయిన్ ప్రధానితో రోడ్ షో
### లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది.

కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

# సీఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

మొదటి పేజీ తరువాయి

ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.

# వచ్చే ఏడాది జనాభా లెక్కలు

మొదటి పేజీ తరువాయి

దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్,అక్టోబర్ 28 : తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలను పరిశీలిస్తే.. టి.కె.శ్రీదేవి - పురపాలక శాఖ డైరెక్టర్, మంద మకరందు - సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్.కె. హనుమంతులు - పర్యాటకశాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ సంచాలకులుగా జెడ్.కె. హనుమంతులకు అదనపు బాధ్యతలు, శశాంక- రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్, ఎస్.హరీశ్ - ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్, హరీశ్‌కు విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, వినయ్‌కృష్ణారెడ్డి - ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ - వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు, కె. చంద్రశేఖర్‌రెడ్డి - డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్. దిలీప్‌కుమార్ - నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోని బాలదేవి - క్రీడాశాఖ సంచాలకులు (అదనపు బాధ్యతలు) కొర్రా లక్ష్మి - రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మికి అదనపు బాధ్యతలు,ఎన్. క్షితిజ - ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ, సుభద్రా దేవి - జీహెచ్‌ఎంసీ అర్బన్ ఫారెస్ట్ అదనపు కమిషనర్, జి.జ్ఞానేశ్వర్ - వికారాబాద్ డీఎఫ్‌ఓగా నియమితులయ్యారు.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! ఈరాజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా? ఈరాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

### దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి



న్యూఢిల్లీ,అక్టోబర్ 28 : దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉంది, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
29 అక్టోబర్
2024





# బడ్జెట్ స్కూల్స్ టీచర్ల సేవలు ప్రశంసనీయం

## ఘనంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి గురుపూజోత్సవం

**బడ్జెట్ స్కూల్స్ టీచర్ల సేవలు ప్రశంసనీయం.. హర్షం వ్యక్తం చేసిన బడ్జెట్ స్కూల్ టీచర్లు**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా గురుపూజోత్సవం సోమవారం యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఈ. ఆచ్చయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కోశాధికారి తీగల జయలక్ష్మి మరియు రాష్ట్ర, జిల్లా, మండల ట్రస్మా నాయకులు, జిల్లా కరస్పాండెంట్లు, మరియు ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

### బడ్జెట్ స్కూల్స్ టీచర్ల సేవలు ప్రశంసనీయం

బడ్జెట్ ప్రైవేట్ స్కూల్ టీచర్ల సేవలు ప్రశంసనీయమని వారిలోని బోధన నైపుణ్యాలు విద్యార్థుల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ తీసుకొస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు తదితర వక్తలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యతతో కూడిన బోధన వల్లనే 65 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారన్న విషయాన్ని వివరించారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా వర్తింప చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుతున్నట్లు వారు ఈ సందర్భంగా ప్రకటించారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ మనుగడకు ఉపాధ్యాయుల సేవలు... వారి త్యాగాలు మరువలేనివి అని వారు వివరించారు. ఉపాధ్యాయుల అంకితభావానికి మరియు సమాజంలో వారికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపింది. ఉపాధ్యాయులు బాలలకు సమగ్ర విద్యను అందించడం, మానసిక వికాసాన్ని ప్రోత్సహించడం, మరియు నైతిక విలువలను నేర్పించడంలో కీలక పాత్ర పోషిస్తారు. వారే మన సమాజానికి నిజమైన మార్గదర్శకులు, భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసే జ్ఞానదాతలుగా అభివర్ణించారు.

### అంకితభావం బడ్జెట్ స్కూల్ టీచర్ల ప్రత్యేకత: కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

ట్రస్మా ఈ సందర్భంగా తన కర్తవ్యాలను అంకితభావంతో నిర్వహించే అందరు ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారి క్రమశిక్షణ, బోధనా పట్ల ఉన్న నిబద్ధత వారిని విద్యారంగంలో అసలైన పునాదిగా నిలిపిందని ట్రస్మా అడ్వైజర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. గురుపూజోత్సవం ద్వారా ఈ గురు-శిష్య సంబంధాన్ని గౌరవిస్తూ, వారి సేవలను ప్రశంసించడం మనందరి బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్సవం విద్యా నాణ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల క్రియాశీలక పాత్రను చూపించడమే కాకుండా, సమాజంలో ప్రతిభావంతులైన వ్యక్తులను తీర్చిదిద్దడంలో వారు చేసే కృషిని గుర్తు చేసిందని తెలిపారు. ట్రస్మా. నాయకత్వం విద్యాభివృద్ధి పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, భవిష్యత్తు తరాలను సమర్థవంతులుగా తీర్చిదిద్దడంలో తాము ముమ్మరంగా శ్రమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియన్న, బండి రాజుల శంకర్, ఐ. రాంరెడ్డి, ఈదర శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, జిట్ట ధనాపరెడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





### “కమిట్మెంట్‌తో బోధించారు... అందుకే ఈ సన్మానం అందుకుంటున్నారు: స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గొట్టిపర్తి భాస్కర్

బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే ఉపాధ్యాయుల్లో కమిట్మెంట్ ఎక్కువగా ఉంటుందని... అలాంటి ఉపాధ్యాయులను యాజమాన్యం అక్కున చేర్చుకొని వారికి కావలసిన అన్ని సౌకర్యాలను చూస్తుందని ట్రస్మా రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు. ఉపాధ్యాయుల్లో మేలురకం వ్యక్తులు క్వాలిటీ ఎడ్యుకేషన్ కు పునాది వేస్తున్నారని ఇక్కడ ఈ సన్మానం అందుకున్న ఉపాధ్యాయులంతా ఆకోవకు చెందిన వారేనని ఈ సందర్భంగా ఉదహరించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శిస్తున్న అంకితభావం, నవీనత మరియు సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవడానికి ప్రేరణ ఇస్తోందన్నారు. ఉపాధ్యాయుల పాత్రను గుర్తించి, గౌరవించే వాతావరణాన్ని సృష్టించడం ద్వార సమగ్రమైన, నైతికతతో నడిచే యువతను పోషించే మార్గదర్శక కాంతిగా నిలుస్తుందన్నారు. జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా, కరుణ, పట్టుదల మరియు ప్రతిభను పెంపొందించే సంస్కృతిని నిర్మించడం ముఖ్యమని విద్య గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, ప్రతి ఉపాధ్యాయుడి ప్రయాణాన్ని, వారి త్యాగాలను, మరియు బాలలకు వెలుగు ప్రసరించే దిశలో వారి సంకల్పబలాన్ని మనం గౌరవించుకుని ముందుకు సాగుదాం అని చెప్పారు. సమిష్టిగా బాధ్యతగల, నమ్మకమైన, మరియు కరుణతో నిండిన భవిష్యత్తు నాయకులను పెంపొందించే విద్యా వాతావరణాన్ని సృష్టించడంలో పని చేయవచ్చన్నారు.

### ఎస్.వీ.ఎన్ ఉత్తమ ఉపాధ్యాయులు గీత, నవీన్ లకు ఘన సన్మానం



గురుపూజోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయురా లుగా గీత టీచర్ ను ఎంపిక చేసి గౌరవించింది. ఆమె గత 15 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తోంది. విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ తో పాటు సృజనాత్మకతను జోడించి బోధన చేస్తున్నది. గణితం బోధించే నవీన్ కూడా గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో అద్భుతమైనటువంటి పనితీరుతో ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా వారిద్దరిని ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.











ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం
29 అక్టోబర్
2024






# కార్తీకమాసోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలం, అక్టోబర్ 28 ( రోమింగ్ న్యూస్ ) : నవంబరు 2 నుంచి డిసెంబరు 1 వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మాసోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రోజు (28.10.2024) ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి శ్రీ ఈ. చంద్రశేఖరరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయంలోని క్యూలైన్లు, లడ్డుప్రసాదాల తయారీ, ఆలయ పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం - పుష్కరిణిహారతి ఏర్పాట్లు, పాతాళగంగ వద్ద ఏర్పాట్లు, పార్కింగు ప్రదేశాల ఏర్పాట్లు మొదలైనవాటిని ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డుప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా శని,ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవురోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాల తయారీ ఉండాలన్నారు. అదేవిధంగా లడ్డు మరియు పులిహోర ప్రసాదాల తయారీలో విధిగా శుచీ శుభ్రతలను పాటిస్తుండాలని సంబంధీకులను ఆదేశించారు. ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లలో భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా త్వరితగతిగా ప్రసాదాలను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. లడ్డు ప్రసాదాల తయారీ తరువాత పుష్కరిణిని పరిశీలించారు. లక్షదీపో త్సవం, దశవిధహారతుల కార్యక్రమాన్ని శ్రీస్వామి అమ్మవార్ల కైంకర్యంగా జరిపించడం జరుగుతోందని, కాబట్టి ఎలాంటిలో పాలు లేకుండా పూర్తి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహింపజేయాలని ఆలయ విభాగానికి సూచించారు. లక్షదీపోత్సవ నిర్వహణకు వీలుగా పుష్కరిణి పరిసరాలలో ఏర్పాటు చేసే ప్రమిదలను క్రమపద్ధతిగా ఏర్పాటు చేయించాల న్నారు. అదేవిధంగా కార్యక్రమంలో పుష్కరిణివద్ద శ్రీస్వామిఅమ్మవార్లను వేంచేబు



చేయించి పూజాదికాలు జరిపేందుకు వేసే వేదికను విశాలంగా ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వారిని ఆదేశించారు. పుష్కరిణి వద్ద తగినంత మేరకు లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా కార్యక్రమాల రోజులలో పుష్కరిణి ప్రాంగణములో ఆకర్షణీయంగా విద్యుద్దీపాలంకరణ చేయాలని కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించడం జరిగింది. లక్షదీపోత్సవాన్ని నిర్వహించే రోజులలో సంప్రదాయబద్ధంగా పుష్కరిణి వద్ద పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. భక్తులకు లక్షదీపోత్సవ మరియు పుష్కరిణి హారతి ప్రాశస్త్యం తెలియజెప్పేందుకు ప్రముఖులచేత ప్రవచనాలు మరియు ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు. కార్యక్రమం గురించి భక్తులకు తెలిసేందుకు వీలుగా తగు ప్రచారాన్ని చేయడంతో పాటు క్షేత్రపరిధిలో బోర్డులను ఏర్పాటు చేయాలని శ్రీశైలప్రభ సంపాదకుడిని ఆదేశించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు పుష్కరిణి పరిసరాలను శుభ్రపరిచే ఏర్పాటు చేయవలసినదిగా పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. తరువాత ఆలయమాడవీధులను పరిశీలించారు. ఆలయ ఉత్తరమాడవీధులలో భక్తులు దీపాలను వెలిగించుకునేందుకు గత సంవత్సరం వలనే తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు పూజాదికాలు చేసుకునేందుకు వీలుగా ఉసిరిచెట్ల కుండీలను ఏర్పాటు చేయాలని ఉ ద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఆలయ పశ్చిమమాడవీధిలో చలువపందిర్లను (పైప్ పెండాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పాతాళగంగలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్తీకమాసంలో భక్తులు అధికసంఖ్యలో పాతాళగంగలో పుణ్యస్నానాలను ఆచరిస్తారని అన్నారు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగమెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాతాళగంగలో ప్రమాదాలు జరగకుండా వుండేందుకు ఏర్పాటు చేసిన బ్యారికేడింగులను దృఢంగా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాతాళగంగ పరిసరాలలో అదనపు లైట్లను ఏర్పాటు చేసిన విద్యుద్దీకరణను పెంచాలని కూడా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శౌచాలయాలను నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా నిర్వహిస్తుండాలని కూడా పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా క్షేత్రపరిధిలో గల పార్కింగు ప్రదేశాలను పరిశీలించారు. అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా తగినంత స్థాయిలో విద్యుత్ దీపాలు ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్నీ కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఆయా పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవలసిన దారులు మరియు పార్కింగ్ స్థలాలు స్పష్టంగా తెలిసేవిధంగా మరిన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఐ /సి) పి.వి. సుబ్బారెడ్డి, పలువురు సహాయఇంజనీర్లు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, ఎస్. లోకేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య జానయ్య గౌడ్ను ఘనంగా సన్మానించిన గోపా



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైఎస్ ఛాన్సలర్ గా నియమితులైన ఆచార్య అల్దాస్ జానయ్య గౌడ్ ను గోపా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, కోశాధికారి మొగిలి రాఘునాద్ గౌడ్ ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ సేవలు, విద్యా ప్రపంచానికి కొత్త వెలుగులు తీసుకొస్తాయని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు ఎంతో సహృదయంతో రాష్ట్ర ప్రభుత్వం గౌడ మేధావికి అవకాశం ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, డాక్టర్ గోపగాని ఆనంద్ గౌడ్, కాగింగ్ బిక్షమయ్య గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూడేపూరి వేణు బాబు గౌడ్, సంయుక్త కార్యదర్శి యల్మకంటి మీరయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అభయాసం పథకం వెంటనే ప్రారంభించాలి

### తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాతాకుల శేఖర్



నకిరేకల్ అక్టోబర్ 28 (రోమింగ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకంను వెంటనే ప్రారంభించి నిధులు విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాతాకుల శేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నకిరేకల్ లో అంబేద్కర్ అభయహస్తం పథకంపై వివిధ పార్టీల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాతాకుల శేఖర్ మాదిగ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి దళిత బంధు పథకం కొరకు బడ్జెట్లో 17,700 కోట్లు నిధులను కేటాయించడం జరిగింది కానీ ఒక రూపాయి కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం పథకం పేరుతో దళితులకు 33, 124.04 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది కానీ స్వయం ఉపాధి రంగాలకు ఎటువంటి నిధులను విడుదల చేయకపోవడం బాధాకరమని గత ప్రభుత్వం కంటే ఎక్కువ రెండు లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తుందో అర్థం కావడం లేదని వాపోయారు. వెంటనే అంబేద్కర్ అభయ హస్తం పథకం కు నిధులు విడుదల చేసి ప్రతి కుటుంబానికి 12 లక్షల చొప్పున అందివ్వాలని దళితుల పక్షపాతిగా పేరు గడించాలని కోరారు. లేనిచో రాబోవు స్థానిక ఎలక్షన్లలో దళితుల%శీ%దరం ఏకమై సరైన నిర్ణయం తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మాజీ అధ్యక్షులు సిహెచ్ కాన్సిరాం, టీకేఎస్ జిల్లా నాయకులు యాతాకుల ఈశ్వర్, రమేష్, ఓబీసీ బీసీ జాతీయ అధ్యక్షులు కారింగుల యాదగిరి, టీఎంఎస్ఎస్ నాయకులు మంద పద్మ, పోలేపల్లి నాగమణి, నగరికంటి వెంకన్న, పందిరి సురేష్ (డాన్) యడవెల్లి సరళ పాల్గొన్నారు

## మల్లన్న సేవలో ఎమ్మెల్యే బొలిశెట్టి

శ్రీశైలం, అక్టోబర్ 28 ( రోమింగ్ న్యూస్ ) : ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వారికి స్థానిక జనసేన పార్టీ నాయకులు రౌతు అశోక్ కుమార్ ,జనసేన పార్టీ (శ్రీశైలం) ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ స్వామి అమ్మవార్ల జ్ఞాపిక ను బహూకరించారు. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పై శ్రీశైల సమేత శ్రీ భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అనంతరం స్థానిక జనసేన నాయకులు రౌతు అశోక్ కుమార్ జనసేన పార్టీ అభివృధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లింగాల గట్టు పింకీ బుజ్జి,దాసరి విక్రం దాస్ ,నరసింహాచారి,జెడ్డా దేవరాజ్, వెంకట శివుడు,జయంత్ ఆచారి,వంశీ దేవయ్య,సుధాకర్, మస్తాన్, రవి ఆచారి,కైలాసింగ్,ప్రకాష్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూన్న వ్యక్తికి

### 30 రోజుల జైలు శిక్ష

శ్రీశైలం, అక్టోబర్ 28 ( రోమింగ్ న్యూస్ ) మహానంది మండలం ఎం సి ఫారం కు చెందిన ఈ శ్యామ్ అనే వ్యక్తి కి 30 రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. మద్యం సేవించి అక్కడికి వచ్చి పోయే మహిళలను, ఎం సి ఫారం లో ఉన్న కాలేజీ లోనికి వెళ్లి విద్యార్థులను కూడా ఇబ్బంది పెట్టడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండడంతో కేసు నమోదు చేశామన్నారు. కోర్ట్ లో హాజరు పరచగా నిందితునికి రెండవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 30 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. నిందితుని నంద్యాల సబ్ జైలుకు తరలించామన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మెడిసిన్ కొరతను లేకుండా చూడాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి కోరడమైనది




శ్రీశైలం, అక్టోబర్ 28 (రోమింగ్ న్యూస్) : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడిసిన్ కొరతను తీర్చాలి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా నాయకుడు వై ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు శ్రీశైలం మండలం లో స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైట్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా నాయకుడు ఆశీర్వాదం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంజక్షన్ కొరత మరియు మిషన్ కొరత భారీగా ఉందని ప్రజలు అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్తే మెడిసిన్ మరియు ఇంజక్షన్ హాస్పిటల్లో లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని, ఉదాహరణ శ్రీశైల మండలం లో ప్రజలు 38 వేలకు పైగ ప్రజలు నివాసముంటున్నారు. అయితే ఇక్కడ స్థానిక సుండిపెంట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ మీద ఆధారపడి చికిత్స పొందుతుంటారు. అంతే కాకుండా శ్రీశైలానికి వేలాదిమంది వచ్చే భక్తులు ఎమర్జెన్సీ టైంలో హాస్పిటల్ కు వస్తుంటారు .అయితే ఇక్కడున్న ప్రభుత్వ ఆరోగ్య ప్రాథమిక హాస్పిటల్ నందు కనీస వసతులు లేకపోవటం అధిక శాతం ఇక్కడ ప్రజలకి టైఫాయిడ్, మలేరియా డెంగ్యూ గ్యాస్టిక్. అనేక విష జ్వరాలకు ఇబ్బందులు పడుతూ ఉంటారు. అయితే ప్రస్తుతానికి జ్వరానికి సంబంధించి ఇంజక్షన్ గాని గ్యాస్టిక్ ప్రాబ్లమ్ వస్తే. అందుబాటులో లేవని కనీస మెడిసిన్ గాని లేదని ఇప్పటికే దగ్గు, జ్వరాలతో ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి నిరాశగా తిరిగి వస్తున్నారని డాక్టర్లు మరియు మెడిసిన్ కొరత ఇంజక్షన్ కొరత ఉండటంతో ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారని. డాక్టర్లను అడగగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంజక్షన్ మెడిసిన్ కొరత ఉందని పై అధికారులకు చెప్తున్నామని వారు చెప్పటం జరిగింది. కోట్ల రూపాయలు ప్రభుత్వం వైద్యానికి ఖర్చు పెడుతుందని చెప్తున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు భారీగా మెడిసిన్ కొరత ఇంజక్షన్ కొరత ఉన్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరించడం తగదని ప్రజల ఆరోగ్య పట్ల నిర్భక్షంగా వ్యవహరించడం. బాధాకరం అని ఆయన ఇది చాలా దారుణమని అన్నారు. అడవుల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం పక్కనే సుండి పెంట ప్రభుత్వాసుపత్రి నందు మెడిసిన్ కొరత, ఇంజక్షన్ కొరత ఉండడం చాలా బాధాకరం. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్తే డాక్టర్లు ఇక్కడ వైద్యం ఉండదని మీరు మార్కాపురం, కర్నూలు, గుంటూరు వెళ్లాలని ఉన్న ఫలంగా డాక్టర్లు పేషంట్లను రెఫర్ చేస్తుంటారు. నిరుపేదలు వాహనాన్ని రెడీ చేసుకునే లోపల చనిపోయిన వారు చాలామంది ఉన్నారు. కొంతమందివైద్యమందక నల్లమల్ల అడవుల్లో ప్రాణాలు పోగొట్టుకున్న వారు కోకొల్లలు ఉన్నారు. ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేసిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలోపూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సుండిపెంట ప్రభుత్వ హాస్పిటల్ కు ఎమర్జెన్సీ వాహనాలు ఏర్పాటు చేయాలని ,ఇంజక్షన్ కొరత ,మెడిసిన్ కొరత లేకుండా చూడాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన బాధ్యత ఉందని లేనిచో ప్రజలందరూ కూడగట్టుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ప్రభుత్వాన్ని ముందు జాగ్రత్తగా హెచ్చరిస్తున్నాం.

## పేద జనాల.. జనార్ధన్ ఇక లేరు

### ఆయన మృతి పార్టీకి తీరనిలోటు

### సిపిఐ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి శ్రీనివాసరావు







జనగామ,అక్టోబర్ 28 (రోమింగ్ న్యూస్) పేదల మనిషిగా పేరు సంపాదించుకున్న కామ్రేడ్ మంగళంపల్లి జనార్ధన్ (65) జనగామలో అనేక దశాబ్దాలుగా పేద ప్రజలు ముఖ్యంగా కార్మికుల సమస్యలపై నిస్వార్థంగా పోరాడుతూ ఆదివారం సాయంత్రం తుది శ్వాసను విడిచారు. ఎలాంటి అహంకారం లేకుండా నిగర్వీగా మితభాషగా ఉంటూ పేద ప్రజల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. సోమవారం ఉదయం ఆయన స్వగృహం నుండి జనగామ ప్రధాన రహదారుల గుండా అంతిమ యాత్ర కొనసాగింది. జనగామ జిల్లా సిపిఐ సీనియర్ నాయకుడు, ఆదర్శ కమ్యూనిస్టు,ఎర్రజెండ ముద్దుబిడ్డ,కామ్రేడ్ మంగళపల్లి జనార్దన్ అకాల మృతి సిపిఐ ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రధానంగా జనగామ జిల్లా అభివృద్ధికి తీరనిలోటని, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు . దివంగత నేత జనార్ధన్ అంతిమ సంస్కారాల కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ మంగళపల్లి జనార్దన్ గారి మృతదేహం పై పూలమాల వేసిన శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభలలో శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో,ప్రధానంగా రాష్ట్ర రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీల అనుకూల వాతావరణం ఏర్పడిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ అనుకూల వాతావరణ ఏర్పడ్డ పరిస్థితుల్లో కామ్రేడ్ జనార్దన్ లేకపోవడం పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని, కార్మిక సమస్యలు అనేక భూ పోరాటాలు ఇళ్ల స్థలాల వంటి పోరాటాల్లో ఎన్నో పోరాటాలు చేసిన కామ్రేడ్ జనార్దన్ సేవలు కమ్యూనిస్టు పార్టీ ఏనాటికి మరువదని, ఒక ఎర్రజెండా ముద్దుబిడ్డగా జనగామ జిల్లా సిపిఐ పార్టీ ఉద్యమ నిర్మాణములో దీర్ఘకాలంగా పనిచేయడమే కాకుండా, ఆర్థికంగా కుటుంబంలో ఎన్ని కష్టాలు వచ్చినా, రాజకీయాలలో ఎన్ని అడ్డంకులు ఏర్పడ్డా, పట్టిన ఎర్రజెండా వదలకుండా, చివరి శ్వాస వరకు ఒక కమ్యూనిస్టుగా నిలబడి ప్రజా సమస్యల పట్ల పోరాడుతూ గొప్ప ఆదర్శ నాయకుడిగా జనార్దన్ చేసిన సేవలు మర్చిపోలేమని శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ, జనగామ జిల్లా సిపిఐ పార్టీ ఉద్యమంలో, ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా, అనేక బాధ్యతను పార్టీ అప్పగించిన, ఇచ్చిన పనిని పకడ్బందీగా అమలు చేసిన ఏకైక నాయకుడని రాజారెడ్డి అన్నారు, అలాగే కొన్ని మండలాల నిర్మాణంలో బాధ్యత వహిస్తూ, పార్టీ పెరుగుదలకు ఎంతో కృషి చేశారని అన్నారు

సిపిఐ పార్టీ జనగామ జిల్లా తరఫున వారి కుటుంబానికి అండగా ఎల్లప్పుడూ ఉంటామని వారి యొక్క సేవలను ప్రతి కామ్రేడ్ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ జనార్ధన్ కుమారుడు మంగళంపల్లి రాజు కూడా తండ్రి బాటలోనే పయనస్తూ ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతుంటారు. ఆయన తండ్రి కామ్రేడ్ జనార్ధన్ ప్రతిభట్ల ప్రముఖులతోపాటు యువకులు వివిధ వర్గాల ప్రజల అనేకమంది రాజు తో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు జనగామ జిల్లా సాధన కొరకు కొనసాగిన ఉద్యమానికి సారథ్యం వహించిన జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు ఆయన సోదరులు ముందు నడువుగా అనేకమంది ప్రముఖులు యువత తోడు నడువగా జనగామ పురవీధుల గుండా దివంగత నేత కామ్రేడ్ జనార్ధన్ అంతిమయాత్ర కొనసాగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గోదా శ్రీరాములు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, బి కే ఏం యు జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ మోతె లింగారెడ్డి , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసయ్య , గోప జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రామ్ దయాకర్, పాతూరు సుగుణమ్మ , జిల్లా సహాయ కార్యదర్శి, ఆది సాయన్న, జిల్లా నాయకులు సొప్పరి సోమయ్య, మోటే శ్రీశైలం . చామకూర యాకూబ్, చింత కింది అరుణ, రావుల సదానందం, యాదగిరి, రమేష్, చల్లూజు మల్లేశం, పాతూరి ప్రశాంత్,జిడి ఎల్లయ్య. నీల కనకయ్య, ఎండి యూనస్, సముద్రాల రాజు, బంటు పాండు, గూగుల్ సఖి, గోల్కొండ నాగరాజు, వందలాది మందిపేద జనాల .. జనార్ధన్ ఇక లేరు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
29 అక్టోబర్
2024





# కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక కేసీఆర్‌వే..

**నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు**

**అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి**





హైదరాబాద్, అక్టోబరు 28 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేయడంబీ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడంబీ ఆ నిల్వలను పెంచడం వంటి కీలక నిర్ణయాలన్నిటినీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆరే తీసుకున్నారని రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు తగిన ఆధారాలనుబీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సమావేశ పత్రాలను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీలపై విచారణలో భాగంగా సోమవారం ఆయన మరోసారి కమిషన్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యారు. ఇంతకుముందు కమిషన్ అడిగిన 16 ప్రశ్నలకు సంబంధించి తాను ఇచ్చిన జవాబులకు అనుగుణంగా సంబంధిత పత్రాలను అందజేశారు. డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోసకు అప్పగించాలని ఆదేశించింది ఎవరు? ఆ డీపీఆర్‌లకు ఎవరు ఆమోదం తెలిపారు!? బ్యారేజీలను ఫలానా ప్రాంతాల్లోనే కట్టాలని ఆదేశాలు ఇచ్చింది ఎవరు? అని కమిషన్ గత విచారణలో ప్రశ్నించగా.. మాజీ సీఎం కేసీఆరేనని చెప్పిన ఆయన.. ఇప్పుడు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే హై పవర్ కమిటీ (హెచ్‌పీసీ) ఏర్పాటైందని, ఆ కమిటీ సమావేశంలోనే ఫలానా ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టాలంటూ నిర్ణయం తీసుకున్నారని చెబుతూ.. హెచ్‌పీసీ సమావేశం తాలూకు మినిట్స్‌ను అందించారు. అలాగే, బ్యారేజీల వ్యయ అంచనాలకు, సవరణ అంచనాలకు ఎవరు ఆమోదం తెలిపారని కమిషన్ అడగ్గా.. కేసీఆరేనంటూ పత్రాలు సమర్పించారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని, ఆ నీటి నిల్వలను కొనసాగించాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రభుత్వాధినేత అంటూ కేసీఆర్ పేరు ఎత్తకుండా జవాబు ఇచ్చారు. బ్యారేజీల్లో సీకెంట్ పైల్స్ వినియోగించాలని చెప్పిందెవరని కమిషన్ ప్రశ్నించగా.. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) సిఫారసు చేసిందంటూ ఆధారాలను అందించారు. మూడు బ్యారేజీల జియో టెక్నికల్ పరీక్షలకు సంబంధించి 14 వాల్యూమ్‌ల నివేదికలను సమర్పించారు. బ్యారేజీల వద్ద టెయిల్ వాటర్ లేకపోవడం కూడా మేడిగడ్డలో బ్లాక్-7 కుంగుబాటుకు కారణమని, పిల్లర్లు 18, 19, 20 దెబ్బతినడానికి ప్రధాన కారణమని గుర్తు చేశారు. బ్యారేజీల్లో 2డీ, 3డీ అధ్యయనాలు మళ్లీమళ్లీ చేయాల్సి వచ్చిందా? అని కమిషన్ ప్రశ్నించగా.. అవునని బదులిస్తూ సంబంధిత పత్రాలనూ అందించారు. 3 బ్యారేజీల్లో ఐఎస్ కోడ్ 7349:2012లోని క్లాజులన్నీ పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. అమలు చేశామని చెప్పారు. బ్యారేజీలు దెబ్బతిన్న తర్వాత వాటిని పరిశీలించి, మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇచ్చారా అని ఆరా తీయగా.. ఇచ్చానని వెంకటేశ్వర్లు తెలిపారు.

**డిజైన్ల లోపం, ఓ అండ్ ఎం వైఫల్యమే కారణం**

మేడిగడ్డలోని బ్లాక్-7 కుంగుబాటు, పలు పిల్లర్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలకు డి జైన్ల ప్రకారం నిర్మాణం చేయకపోవడం, 2019 వరదల తర్వాత బ్యారేజీల దిగువ, ఎగువ భాగాల్లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు చేయకపోవడమే కారణమని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం కమిషన్‌కు నివేదిక అందించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సహాయంగా నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విష యం తెలిసిందే. రికార్డులను, బ్యారేజీలను పరిశీలించి ఆ కమిటీ సోమవారం తన నివేదికను కమిషన్‌కు సమర్పించింది.

వరద ప్రవాహానికి అనుగుణంగా డి జైన్ జరగలేదని, డిజైన్ ఒక విధంగా ఇస్తే.. నిర్మాణం మరో విధంగా జరిగిందని, నీటిని మళ్లించడానికే బ్యారేజీలను నిర్మించారని, కానీ, నీటిని మళ్లించకుండా దీర్ఘకాలం నిల్వ చేయడంతో ఇసుక మైనింగ్ జరిగి బ్లాకు కుంగిందని వివరించింది. సీకెంట్ పైల్స్ సక్రమంగా వేయకపోవడం కూడా బ్యారేజీల వైఫల్యానికి కారణమని నివేదించినట్లు సమాచారం. ఇక ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మంగళవారం కమిషన్ కార్యాలయానికి వచ్చిన అనంతరం సాయంత్రం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కోల్‌కతాకు తిరిగి వెళ్లనున్నారు. తదుపరి విచారణ నవంబరులో ప్రారంభం కానుంది.

# మోమోస్ తిని మహిళ మృతి

**మరో 50మందికి అస్వస్థత**





హైదరాబాద్, అక్టోబర్ 28 : మోమోస్ తిని మహిళ మృతిచెందగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం (31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 50 మంది వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మోమోస్ తిన్నవారిలో దాదాపు 10 మంది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్‌తో పాటు ఇచ్చే మయోనైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా

## రేవంత్ సర్కార్‌పై రేగా మండిపాటు

భద్రాచలం,అక్టోబర్ 28 : మాది ప్రజా పాలన అంటూ పదే పదే వల్లె వేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పదకొండు నెలల పాలనలో సాధించేదేమీ లేదన్నారు. కక్షసాధింపు ధోరణితో కూడుకున్న పాలన సరికాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికొదిలేసిన మంత్రులు విదేశీ యాత్రల్లో విహరిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ సంప్రదాయం ప్రకారం దావత్ చేసుకుంటే దానిని రేవ్ పార్టీగా చిత్రీకరించి రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలక ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోల రాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, ప్రకాశ్, గుంజా ఏడుకొండలు, సీతామహాలక్ష్మి, కీసర యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే

భద్రాచలం,అక్టోబర్ 28 : భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్నంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. ఈ మేరకు దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

# సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు

హైదరాబాద్,అక్టోబర్ 28 : తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

**బామ్మర్ది తప్పు చేస్తే వెనకేసుకు వస్తారా**

**జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారంపై కెటిఆర్ సమాధానం ఇవ్వాలి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘాటు విమర్శలు**



హైదరాబాద్,అక్టోబర్28 : రాజ్ పాకాల పామ్ హౌస్‌లో డ్రగ్స్ వాడినట్లు పెద్ద అభియోగం ఉందని.. కేటీఆర్ దానికి సమాధానం చెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బామ్మర్ది తప్పు చేస్తే పోలీసులకు సహకరించకుండా కెటిఆర్ ఎదురుదాడి చేస్తున్నాడని మండిపడ్డారు. జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంపై సమాధానం చెప్పాలని అన్నారు. తాజాగా ఈ అంశంపై స్పందించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బామ్మర్ది తప్పుచేస్తే కేటీఆర్ వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయొద్దని.. బామ్మర్ది తప్పును వెనుకేసుకొస్తే కేటీఆర్ రాజకీయంగా సమాధి కాక తప్పదని అన్నారు. తప్పు చేయక పోతే హోస్ట్ రాజ్ పాకాల ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. జన్వాడ పామ్ హౌస్ లో స్టింగ్ ఆపరేషన్ జరగలేదని.. కేవలం పిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారని స్పష్టం చేశారు. రాజ్ పాకాల గతంలో జూబ్లీ హిల్స్ లో హై లైఫ్ పబ్ ను నడిపాడని..ఆ పబ్ లో రాజ్ పాకాల డ్రగ్స్ నడిపాడని అందరికీ తెలుసని అన్నారు. ఓనర్ రాజ్ పాకాల లేకుండా ఇంట్లో దావత్ చేస్తారా అని ప్రశ్నించారు. రాజ్ పాకాల క్లోజ్ ఫ్రెండ్ విజయ్ మద్దూరి డ్రగ్స్ తీసుకొని అడ్డంగా దొరికిపోయాడని అన్నారు. రాజ్ పాకాల పోలీసుల ఎదుట జరిగిన విషయం చెప్పకపోతే అందరూ డ్రగ్స్ వాడినట్లు ప్రజలు భావిస్తారని అన్నారు. రాజ్ పాకాల 111 జీవోలో ఇల్లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు లిక్కర్ కు పర్మిషన్ తీసుకోవాలాని తెలియదా అని ప్రశ్నించారు. గృహ ప్రవేశం చేసి దావతలు చేసుకోవడం తెలంగాణలో కొత్తేమికాదని.. తెలంగాణలో రూల్ ఆఫ్ లా వచ్చింది కాబట్టి ఇప్పుడు ఇవన్నీ బయట పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ మద్యం,డ్రగ్స్ ఏరులై పారిందని అన్నారు. 16 విదేశీ మద్యం బాటిళ్లతో రాజ్ పాకాల అడ్డంగా దొరికి పోయారని.. 6.5 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పరిమిషన్ తీసుకోవాలని కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ కు సెర్చ్ చేయడానికి వారెంట్ అవసరం లేదని చట్టం చెప్తుందని.. అది తెలియక కేటీఆర్ నవ్వుల పాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జడ్జిలతో జరిగే విచారణలో కాళేశ్వరం స్కామ్,ఫోన్ ట్యాపింగ్,భూదాన్ స్కామ్ లు బయటకు వస్తాయని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయని గుర్తించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు ప్రతిపక్ష నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీ ప్రభుత్వం గతంలో చేసినట్లుగా ఫామ్‌హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ చేయలేదు. జూబ్లీహిల్స్ హై లైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పే సన్‌బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో జరిగిన పార్టీకి సంబధించి రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలి. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు.. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అన్నారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

**వారి వివరాలు వెంటనే ప్రకటించండి**

**తప్పు చేసినా ఇంకా బుకాయింపా**

**కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు**



హైదరాబాద్,అక్టోబర్ 28 : మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.



# నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

**అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు**

**చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత**

**అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

హైదరాబాద్,అక్టోబర్ 28 : నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు. ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. నా నోట మాట రాలేదు. నా మనసు అమితానందంతో నిండిదిపోయింది. ఆ రోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్ షా, చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటి నుంచి ఆ మాటలు రావడం అంటే ఎంత పెద్ద విషయమో కదా. ఆయన మాటలు నన్ను ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవని చిరంజీవి చెప్పారు. నేను 1990లో హిందీలో తొలి సినిమా (ప్రతిబంధ్) చేసినప్పుడు అమితాబ్‌కు చూపించాను. ఆయన సినిమా చూస్తున్నంతసేపూ చాలా ఆందోళనగా ఉన్నాను. ఆయనకు నచ్చుతుందో లేదో అని అనుకుంటూ ఉన్నా. సినిమా అయ్యాక ఆయన వచ్చి 'శక్తివంతమైన నటన నీది, సమాజానికి అవసరమైన సినిమా ఇది' అని మెచ్చుకున్నారు. ఆ మాటలు నాకు ఎంతో శక్తినిచ్చాయి. ఆ సమయంలో నేను పిల్లాడిని అయిపోయి ఆయన మాటలకు సంతోషించాను. నా కెరీర్ ప్రారంభం నుంచి ఆయన నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆయన 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లినప్పుడు, మా ఇంట్లో శుభకార్యాలకు వచ్చినప్పుడు ఆయన నాపై ఎంతో ప్రేమ చూపిస్తారని తెలిపారు. 'సైరా'లో నా గురువు పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఎలా సంప్రదించాలా? అని సినిమా టీమ్ ఆలోచిస్తుండగా.. నేను ఆయనకు ఓ మెసేజ్ చేశాను. ఆయన నుంచి రిప్లయ్ రాకపోతే అక్కడితో ఆ ప్రయత్నం ఆపేద్దాం అనుకున్నాను. కానీ ఆయన వెంటనే రెస్పాండ్ అయ్యారు. దాంతో నేను సినిమాలో పాత్ర కోసం చెప్పాను. సినిమాలో మీరు నాకు గురువుగా నటించాలి అని కోరాను. దానికి ఆయన 'నేను చేస్తాను' అని చెప్పారు. మీ కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అని అడిగాను. దానికి ఆయన 'నా గురించి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కర్లేదు. నేను నా గురించి చూసుకుంటాను' అని చెప్పారు. అదీ ఆయన గొప్పతనం. సినిమా ఆఖరి రోజు 'ఫార్మాలిటీస్' (పారితోషికం) గురించి మొహమాటపడుతూ అడిగాను. దానికి ఆయన 'ఫార్మాలిటీస్ ఏమీ అక్కర్లేదు. నువ్వు నా స్నేహితుడివి. నీ మీద ప్రేమాభిమానాలతో ఈ సినిమా చేస్తున్నాను. నన్ను ఇన్‌సల్ట్ చేయొద్దు' అని అన్నారు. అది ఆయన నా మీద చూపించే అభిమానం అని 'సైరా' రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరంజీవి. అమితాబ్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. అందరి ముందు నా మనసు లోతుల్లోంచి చెబుతున్న మాటలు ఇవి. నేను మీకు ఏమి తిరిగి ఇవ్వగలను. మీకు ధన్యవాదాలు చెప్పడం తప్ప. మీకు ఆ దేవుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

'తెలుగులో ఇంట గెలిచి రచ్చ గెలవాలి అని ఓ నానుడి ఉంది. నా విషయంలో రచ్చ గెలిచి ఇప్పుడు ఇంట గెలిచాను ఏమో అనిపిస్తోంది. నటుడిగా నేను ఎదుగుతున్న సమయంలో బయట ప్రేక్షకులు, సన్నిహితుల నుంచి ప్రశంసలు వచ్చేవి. అయితే ఇంటికి వెళ్లినప్పుడు మా నాన్న సినిమాలు చూసి పొగుడుతారేమో అని అనుకునేవాణ్ని. మా నాన్నకు నటన అంటే చాలా ఇష్టం. అలాంటి మా నాన్న నన్ను ఎందుకు పొగడరు అనిపించేది. ఓ రోజు ఇంటికి వెళ్లినప్పుడు నా కవర్ పేజీలతో కొన్ని పుస్తకాలు చూస్తున్నారు. నేను వెళ్లేసరికి తీసి పక్కన పడేశారు. 'ఫొటోలు బాగున్నాయిరా' అని ఓ మాట అంటారేమో అని అనుకున్నాను. కానీ ఆయన అలా అనలేదు. లోపలకు అమ్మ దగ్గరకు వెళ్లి.. 'ఏంటమ్మా నాన్న ఎప్పుడూ నా గురించి ఓ మాట అనరు, బాగుందని కూడా చెప్పరు' అని అడిగాను. బయట రచ్చ ఎంత గెలిచినా సరే.. ఇంట గెలవడం లేదు అనిపిస్తోంది అని అన్నాను. దానికి అమ్మ 'లేదురా నాన్న చాలా పొగుడుతారు. ఏం చేశాడు నా కొడుకు, అదరగొట్టేశాడు' అని అంటుంటారు అని చెప్పింది. మరి నా దగ్గర ఆ మాటలు అనొచ్చు కదా అని అమ్మను అంటే 'బిడ్డల్ని తల్లిదండ్రుల్ని పొగడకూడదు. అది వారికి ఆయుక్షీణం అని అమ్మ చెప్పింది అని చిరు తెలిపారు. సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నా ఇల్లు అనుకునే పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజండరీ పురస్కారం ప్రదానం చేయబోయారు. ఆ సమయంలో చాలా ఆనందమేసి ధన్యుణ్ని అనుకున్నా. కానీ ఆ రోజు కొన్ని ప్రతికూల



పరిస్థితుల నేపథ్యంలో కొందరు హర్షించని ఆ సమయంలో ఆ పురస్కారాన్ని తీసుకోవడం సముచితం అనిపించలేదు. అందుకే ఆ రోజు ఆ అవార్డుని ఓ క్యాప్సుల్ బాక్స్‌లో పడేసి.. నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుంటాను అని చెప్పాను. అంటే ఆ రోజు నేను ఇంట గెలవలేదు. ఈ రోజు ఏఎన్నార్ అవార్డును అందుకున్న రోజున ఇప్పుడు అనిపిస్తోంది.. 'నేను ఇంట గెలిచాను.. రచ్చ గెలిచాను' అని. అందుకే ఈ పురస్కారం గురించి చెప్పడానికి నాగార్జున, వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా ఆనందించాను. నాకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, గిన్నిస్ బుక్‌లో స్థానం.. ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నా వాళ్లు నన్ను గుర్తించి నాకు అవార్డు ఇస్తుండటం నాకు గొప్ప విషయంగా అనిపించింది. అందుకే నాగార్జునతో ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన అవార్డు అని చెప్పా. ఇదే మాట స్టేజీ మీద చెప్పాలి అనుకున్నాను. ఇప్పుడు చెప్పాను అని చిరంజీవి తన ఆనందాన్ని తెలియజేశారు. అమ్మను ఇలా ఫ్రంట్ సీట్‌లో కూర్చోబెట్టడానికి ఓ కారణం ఉంది. ఏఎన్నార్ గారి అభిమానుల్లో సీనియర్ మోస్ట్ ఫ్యాన్ ఎవరన్నా ఉన్నారు అంటే అది అమ్మే. ఎలాంటి ఫ్యాన్ అనేది తెలియాలంటే.. కొన్నేళ్ల క్రితం జరిగిన సంఘటన గురించి చెప్పాలి. అమ్మ మొగల్తూరులో గర్భిణిగా ఉంది. నెలలు నిండి ప్రసవానికి సిద్ధమవుతోంది. ఆమె కడుపులో ఉన్న జీవి.. ఈ చిరంజీవి. ఆ సమయంలో నాన్నను అమ్మ ఓ కోరిక కోరింది. 'నాగేశ్వరరావు సినిమా 'రోజులు మారాయి' రిలీజైంది. నేను వెళ్లి చూడాలి. మళ్లీ తర్వాత అంటే కుదరదు. ప్రసవం అయితే బయటకు పంపరు' అని అంది. బస్సు వసతులు సరిగ్గా లేకపోవడంతో జట్కా బండి ఏర్పాటు చేశారు నాన్న. బండిలో వెళ్తుండగా.. బస్సుకు దారిచ్చే క్రమంలో తిరగబడింది. మొత్తంగా పొలంలో బండి సహా అమ్మ, నాన్న తిరగబడ్డారు. దీంతో తిరిగి ఇంటికి వెళ్లిపోదాం' అని నాన్న అంటే.. 'లేదు లేదు నేను సినిమాకు వెళ్లాల్సిందే' అని పంతం పట్టి సినిమా చూసింది. అంత పిచ్చి అమ్మకు సినిమాలంటే.. అందులోనూ నాగేశ్వరరావు సినిమాలు అంటే మరీ అభిమానం అని చిరు చెప్పారు. నాగేశ్వరరావు అంటే అమ్మకు ఉన్న అభిమానం.. రక్తం ద్వారా నాకు వచ్చిందేమో అనిపిస్తుంటుంది. ఆయన డ్యాన్స్‌లు అంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాల్లో పాటలు వస్తే చూస్తూ, అనుకరిస్తూ డ్యాన్స్‌లు వేసేవాణ్ని. అలాంటి ఏఎన్నార్‌గారు నా గురించి గొప్పగా మాట్లాడారు. 'నాకు ఎముకలు ఉన్నాయి, కానీ చిరంజీవికి ఎముకలు లేవని ఓసారి అన్నారు. మరో సందర్భంలో 'నేను డ్యాన్సులు వేయడానికి ఆద్యుణ్ని. ఆ డ్యాన్స్‌లకు స్పీడ్, గ్రేస్ పెంచింది చిరంజీవే. హీరోయిన్లతో చిరు డ్యాన్స్ వేస్తుంటే నేను ఆయన్నే చూస్తాను' అని ఏఎన్నార్ చెప్పారు. అంతలా నన్ను ఆయన అభిమానించేవారు' అని ఏఎన్నార్‌ని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. మేం చెన్నై నుంచి షూటింగ్‌కి వచ్చినప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఆయన ప్రత్యేకంగా వచ్చి కలిసేవారు. మీ లాంటి యువ నటులు మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చేయాలి. అప్పుడే పరిశ్రమ నిజంగా ఆంధ్రప్రదేశ్ బదిలీ అయింది అనిపిస్తుంది అని ప్రోత్సహిస్తుండేవారు. అప్పుడు ఆయన చేసిన కృషి ఫలితాన్నే ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. 'కాలేజీ బుల్లోడు' వంద రోజుల ఫంక్షన్‌కు నన్ను పిలిచారు. ఆయన వెనుక సీట్‌లో నేను కూర్చుని ఉన్నా. ప్రేక్షకులు పెద్ద ఎత్తున కేరింతలు కొడుతున్నారు. చాలాసేపు అయినా ఆ ఉత్సాహం ఆగలేదు. దాంతో ఆయన నావైపు తిరిగి 'ఆ కేరింతలు నీ కోసమే.. లేవు పైకి ప్రేక్షకుల్ని పలకరించు' అని అన్నారు. 'వద్దలెండి సర్' అని నేనంటే.. 'ఏంటయ్యా మొహమాటం పడతావ్.. మీరు ముందుండాలి.. రా ముందుకు రా' అని నాతో అభివాదం చేయించారు. మామూలుగా అయితే అలాంటి సమయంలో సీనియర్ నటులు ఎవరైనా ప్రశంసల్ని ఇంకొకరికి షేర్ చేయడం కాస్త సంశయిస్తారు. కానీ ఆయన నన్ను ప్రోత్సహించారు. అదీ ఆయన గొప్ప మనసు' అని చిరంజీవి ఏఎన్నార్‌తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'మెకానిక్ అల్లుడు'లో కలసి నటించినప్పుడు ఆయన నుంచి ఎన్నో మంచి విషయాలు, ఎలా నడుచుకోవాలి అనే విషయాలను నేర్చుకున్నా. ఆ సినిమాకు నాకో గొప్ప అనుభూతి. ఆ సమయంలో ఆయన్ను చూస్తే నడిచి వచ్చే ఎన్‌సైక్లోపీడియా అని అనిపించేది. ఆయనతో మాట్లాడినప్పుడు ఎంతో సరదాగా కలిసిపోయేవారు. విదేశాలకు షూటింగ్‌లకు వెళ్లినప్పుడు ఆయన కోసం చిన్నపాటి గిఫ్ట్‌లు తెచ్చేవాణ్ని. నేను రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత కూడా ఆయనతో మాట్లాడేవాణ్ని. పరిశ్రమల గురించి, రాజకీయ పరిస్థితుల గురించి ఆయనతో చర్చించేవాడిని. ఆయనంటే నాకు పితృసమానులు. ఈ విషయం నేను బయట ఎక్కడా చెప్పే అవకాశం రాలేదు. ఇప్పుడు ఇక్కడ చెబుతున్నా. ఆ అభిమానం.. ఆ తర్వాత నాగార్జున మీద చూపిస్తున్నాను. నా గురించి, నా ఆరోగ్యం గురించి నాగార్జునతో అంతే అభిమానంగా చర్చిస్తూ ఉంటా. నాగార్జున నాకు ఆరోగ్య సూత్రాలు తెలిపే డాక్టర్ కూడా. నేను ఇప్పటికీ యంగ్‌గా, సరదాగా ఉన్నానంటే కారణం నాగార్జున కూడా. ఆహారం, ఆరోగ్యం విషయంలో ఎప్పుడూ సలహాలు ఇస్తూ ఉంటారు. అందుకే నేను కూడా గుడ్డిగా ఫాలో అయిపోతుంటాను. ఆ భగవంతుడు నాకిచ్చిన అద్భుతమైన స్నేహితుడు నాగార్జున. అఖిల్ నన్ను పెదనాన్న అని పిలుస్తుంటాడు. ఆ మాట వింటుంటే పుత్రవాత్సల్యం అనిపిస్తోంది. వాడు నాకు మరో బిడ్డ లాంటివాడు. అక్కినేని కుటుంబం మొత్తం మా కుటుంబ సభ్యుల్లాంటివారే. మా కుటుంబం పట్ల అక్కినేని కుటుంబం చూపించే ప్రేమకు నేను దాసుడిని. ఆ ప్రేమను నా జీవితాంతం పదిలపరుచుకుంటా. నాగ్ లాంటి స్నేహితుణ్ని నా మనసులో పదిలం చేసుకుంటాను' అని చిరంజీవి అన్నారు. అక్కినేని పురస్కారం నాకు రావడం ఎంతో ఆనందంగా ఉంది. దేవానంద్, లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, హేమ మాలిని, కె.బాలచందర్ లాంటి గొప్పవాళ్లకు ఇచ్చిన పురస్కారం నాకు దక్కడం నా పూర్వ జన్మ సుకృతం. ఈ అవార్డు రావడం నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది అని చెప్పాలి. నా జీవితాంతం ఈ అనుభూతిని మనసులో పెట్టుకుంటాను' అని చిరంజీవి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని నాకు ఇవ్వడం సముచితం అని భావించి నాకు ఇచ్చిన ఏఎన్నార్ అవార్డు కమిటీకి, ఛైర్మన్ సుబ్బరామిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను' అని చిరంజీవి ప్రసంగం ముగించారు.

# నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

హైదరాబాద్,అక్టోబర్ 28 : హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# రాజ్ పాకాలకు పోలీసుల నోటీసులు

## విచారణకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్28 : ఫాంహౌస్‌లో పార్టీ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని.. నేడు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. అడ్రస్ ప్రూఫ్, కేసుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. విచారణకు రాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులకు అందుబాటులోకి రాకపోవ దంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో ఉన్న నోటీసులను రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి అతికించారు. పోలీసుల నోటీసుల నేపథ్యంలో హైకోర్టును రాజ్ పాకాల ఆశ్రయించారు. అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు.

# తెలంగాణలో రాజకీయ కలకలం

**ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు**

**జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ**

హైదరాబాద్,అక్టోబర్ 28 : జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న వ ంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా



చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇల్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# లాభాల్లో మార్కెట్ సూచీలు

## సానుకూల సంకేతాలతో కొనుగోళ్ల మద్దతు

ముంబయి,అక్టోబర్ 28 : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో కొనసాగాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా గత కొన్ని రోజులుగా వరుస నష్టాలు చవిచూస్తున్న సూచీలు.. సోమవారం తిరిగి పుంజుకున్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో రాణిస్తున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లు, నిఫ్టీ దాదాపు 300 పాయింట్ల మేర లాభపడడం గమనార్హం. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి సెన్సెక్స్ 909 పాయింట్ల లాభంతో 80,311.44 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ సైతం 234.75 పాయింట్ల లాభంతో 24,415.55 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్‌తో పాటు మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో కొనసాగు తున్నాయి. టెక్ మహీంద్రా, కోటక్ బ్యాంక్, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రం నష్టాల్లో కొనసాగుతున్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.7 లక్షల కోట్లు పెరిగి రూ.442.66 లక్షల కోట్లకు చేరింది. స్టాక్‌మార్కెట్ సూచీలు ఇటీవల వరుస నష్టాలు చవిచూశాయి. నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటే జీవనకాల గరిష్ఠాల నుంచి దాదాపు 8 శాతం మేర కుంగింది. ఇదే అవకాశంగా భావించి మదుపర్లు కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు జరపడం నేటి ర్యాలీకి కారణంగా అనలిస్టులు. విశ్లేషిస్తున్నారు .ఆసియా మార్కెట్లు లాభాల్లో ప్రారంభమవడంతో దేశీయ మార్కెట్ సూచీలు అదే బాటలో పయనిస్తున్నాయి. జపాన్ నిక్కీ భారీ లాభాల్లో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లూ పాజిటివ్‌గా కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడమూ మరో కారణం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పటికీ.. చమురు, న్యూక్లియర్ వంటి వాటి జోలికిపోకపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన కొంతమేర తగ్గింది. దీంతో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ సోమవారం 3 డాలర్ల మేర క్షీణించి 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇది మన మార్కెట్లకు పాజిటివ్ అంశంగా మారింది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
29 అక్టోబర్
2024



# న్యూజిలాండ్‌తో కీలకం కానున్న వాంఖడే టెస్ట్




ఒకప్పుడు భారత్ బలమే స్పిన్. ఇప్పుడు స్పిన్ బౌలింగ్ ను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడుతోంది. శ్రీలంక టూర్ లో వన్డే సిరీస్ ను కోల్పోయిన రోహిత్ సేన ఇప్పుడు స్వదేశంలోనే టెస్ట్ సిరీస్ ను కోల్పోయింది. పెద్దగా అంచనాలు లేకుండానే భారత్ న్యూజిలాండ్ చేతిలో ఏకంగా 113 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్చేరాలంటే ఇకపై భారత్ వరుసగా విజయాలు సాధించాలి. దీంతో న్యూజిలాండ్ తో వాంఖడే టెస్ట్ కీలకంగా మారింది. భారత స్టార్ ఆటగాళ్ల అనుభవానికి కూడా ఈ మ్యాచ్ సవాలు విసరబోతోంది. టీమిండియా పరువు నిలబడాలంటే ఆఖరి టెస్టులో తప్పకుండా విజయం సాధించాలి. లేదంటే కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని చర్చ జోరుగా జరుగుతోంది. న్యూజిలాండ్ తో మూడో టెస్ట్ కు ముందు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఓ రకంగా సీనియర్లకు కూడా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లే అని కామెంట్లు సైతం వినిపిస్తున్నాయి. ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్ ను రద్దు చేసినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. ఎవరైనా సరే ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనాల్సిందేనని కఠినంగా గౌతమ్ గంభీర్ హెచ్చరించినట్టుగా తెలుస్తోంది. సాధారణంగా స్టార్ ప్లేయర్లకు ఆప్షనల్ ప్రాక్టీస్ నుంచి ఇందులో మినహాయింపును ఇస్తారు. ఇందులో స్టార్ బ్యాటర్స్, స్టార్ బౌల్లర్స్ పాల్గొంటారా లేదా అనేది వారి ఆసక్తి మీదే ఆధారపడి ఉండేది. అసలైన మ్యాచుకు ముందు గాయపడతారనే భయంతో ఆక్షనల్ ప్రాక్టీస్ సెషన్ ను నిర్వహిస్తూ ఉంటారు. అయితే వాంకడే టెస్ట్ కు ముందు అలాంటి ఛాన్సులు లేనట్టేనని ప్రచారం జరుగుతోంది. కోహ్లీ, రోహిత్, బూమ్రా వంటి వాళ్లకు కూడా సీరియస్ గా ప్రాక్టీస్ చేయాల్సిందేనని కథనాలు వస్తున్నాయి. పూణేలో స్టార్ ప్లేయర్లు కూడా స్పిన్ ను సమర్థవంతంగా ఎదురుకోలేకపోయారు. విరాట్ స్పిన్ బలహీనతలు పదేపదే బయట పడుతున్నాయి. టెస్టుల్లో రోహిత్ శర్మ సైతం నిలకడగా రాణించలేకపోతున్నాడు. అందుకే బ్యాటర్స్ అందరికీ ప్రత్యేకంగా స్పిన్ బౌలింగ్ లో ప్రాక్టీస్ సెషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో గౌతమ్ గంభీర్ ఉన్నాడని టాక్ వినిపిస్తోంది. న్యూజిలాండ్, టీమిండియా మధ్య నవంబర్ 1వ తేదీన మూడు టెస్టుల ఫార్మాట్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్లో గెలిచి సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయాలని కివిస్ ఆరాటపడుతోంది. భారత్ లో చరిత్ర సృష్టించాలని ఆరాటపడుతోంది. ఇదే సమయంలో సిరీస్ లో న్యూజిలాండ్ ఆదిక్యాన్ని 2-1కి తగ్గించడం పైన రోహిత్ శర్మ ఫోకస్ చేసింది. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఆతిధ్య జట్టు ఆత్మ విశ్వాసం సాధించాలని అనుకుంటుంది. మూడో మ్యాచ్కు ముందు ఈనెల 30, 31న భారత్ ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనబోతోంది. వ్యూహాలు మార్చి రోహిత్ సేన సక్సెస్ అవుతుందా. కివీస్ పైన పంజా విసురుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. శుక్రవారం నుంచి ఇండియా - న్యూజిలాండ్ జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. బుమ్రా , రిషబ్ పంత్ , రవీంద్ర జడేజాలకు విశ్రాంతి ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.

## కెప్టెన్ గా రాహుల్ ను వదులుకోవడానికి సిద్ధమైన లక్నో

లక్నో జట్టు అందరూ అనుకున్నట్టుగానే అడుగులు వేస్తోంది. 2025 ఐపీఎల్ సీజన్లో కెప్టెన్ గా రాహుల్ ను వదులుకోవడానికి సిద్ధమైంది. అంతేకాదు అతడి స్థానంలో కొత్త కెప్టెన్ ను నియమించుకోవడానికి కూడా రెడీ అయింది.. మరో మూడు రోజులు మాత్రమే రిటైన్ లిస్ట్ సమర్పించడానికి గడువు ఉంది. దానికంటే ముందే లక్నో జట్టు సంచలన నిర్ణయాలు తీసుకుంది.. ఇద్దరు అనామక ఆటగాళ్లతో పాటు, ముగ్గురు స్టార్ ఆటగాళ్లను జట్టులో ఉంచుకోనుంది. నిబంధనల ప్రకారం ఈనెల చివరి తేదీ లోపు యాజమాన్యాలు తమ రిటైన్ లిస్టును సమర్పించాల్సి ఉంది.. ఒక్కో జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్డ్ ఆటగాళ్లు , ఇద్దరు అన్ క్యాప్డ్ ఆటగాళ్లకు అవకాశం ఉంది. ఆర్టీఎం కార్డు ద్వారా లేదా బీసీసీ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరతో రిటైన్ చేసుకోవడానికి ఫ్రాంచైజీలకు అవకాశం ఉంది. అలా రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు వరుసగా 18, 14, 11 కోట్లు ఇవ్వాలి. ఒకవేళ నాలుగో, ఐదో ఆటగాడిని జట్టులోకి తీసుకోవాలి అనుకుంటే 18, 14 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అనామక ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలనుకుంటే నాలుగు కోట్లు చెల్లించాలి. అయితే ఈ నిబంధనల ప్రకారం లక్నో జట్టు ఇద్దరు అనామక ఆటగాళ్లు మోహసిన్ ఖాన్, ఆయుష్ బదోని ని రిటైన్ చేసుకోనుంది. వీరితోపాటు నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్ ని వరుసగా 18, 14, 11 కోట్ల చెల్లించి తీసుకోనుంది. నికోలస్ పూరన్ కు జట్టు సారధ్య బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకుంది. మార్కస్ స్టోయినిస్ ను రైట్ టు మ్యాచ్ కార్డు ద్వారా అంటిపెట్టుకోనుంది.కొంతకాలంగా పూరన్ టి20లలో అద్భుతంగా ఆడుతున్నాడు. ఏకంగా గేల్ రికార్డులను కూడా బద్దలు కొడుతున్నాడు. బ్యాటర్ గానే కాదు, వికెట్ కీపర్ గానూ పూరన్ సత్తా చాటుతాడు. అందువల్లే రిటైన్ జాబితాలో ఫస్ట్ ప్రయారిటీగా పూరన్ ను లక్నో జట్టు ఎంచుకుందని తెలుస్తోంది. అయితే జట్టు కెప్టెన్సీ నుంచి బయటికి వెళ్లిపోవడం అనివార్యం కావడంతో.. రాహుల్ వేలంలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ అతడు కనుక వేలంలోకి వస్తే దక్కించుకోవాలని.. కెప్టెన్ గా నియమించాలని బెంగళూరు జట్టు భావిస్తోంది. ఎందుకంటే ఈసారి డూ ప్లె సిస్ కు ఉద్వాసన పలకాలని బెంగళూరు యాజమాన్యం నిర్ణయించుకుంది. అందువల్లే అతని స్థానాన్ని రాహుల్ తో భర్తీ చేయాలని భావిస్తోంది. డూ ప్లెసిస్ గత సీజన్లో అంతగా రాణించలేకపోయాడు. పైగా అతడికి వయసు కూడా ఎక్కువ కావడంతో చురుకుగా ఆడలేక పోతున్నాడు. దీంతో అతడిని బయటికి పంపించి.. రాహుల్ ను కెప్టెన్ చేయాలని బెంగళూరు యాజమాన్యం నిర్ణయించుకుంది.



## అదే నా చిన్నప్పటి కల: నితీశ్ రెడ్డి



ఆస్ట్రేలియాపై ఆడాలనేది తన చిన్నప్పటి కల అని తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. ప్రతి క్రికెటర్‌కు దేశం తరఫున టెస్టు క్రికెట్ ఆడటం గౌరవంగా భావిస్తాడని, తనకు ఇప్పుడు అలాంటి అవకాశం రానుండటం ఆనందంగా ఉందన్నాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్‌ఆర్‌హెచ్‌లో ఆడానని, ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా బరిలోకి దిగాల్సి ఉంటుందని నితీశ్ చెప్పాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌కు నితీశ్ ఎంపికైన సంగతి తెలిసిందే. పేస్ ఆల్‌రౌండర్ లోటును నితీశ్‌తో బీసీసీఐ భర్తీ చేసింది. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడాడు. 'ప్రతి క్రికెటర్‌కు దేశం తరఫున టెస్టు క్రికెట్ ఆడటంను గౌరవంగా భావిస్తాడు. నాకు అలాంటి అవకాశం రానుండటం చాలా ఆనందంగా ఉంది. 2024లో నాకు ప్రతిదీ మంచే జరుగుతోంది. ఆ దేవుడికి కృతజ్ఞతలు. తప్పకుండా మంచి ఆల్‌రౌండర్‌గా రాణిస్తాననే నమ్మకం ఉంది. ఆస్ట్రేలియా జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. నాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. చిన్నప్పటి నుంచి ఆసీస్‌పై ఆడాలనే కల ఉంది. ఇప్పుడు అది నెరవేరుతుందనుకుంటున్నా. ఇప్పుడు ఇండియా-%ూ% మ్యాచ్‌పైనే దృష్టి పెట్టా. ఐపీఎల్ ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్‌ఆర్‌హెచ్‌లో ఆడాను. ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా ఆడాల్సి ఉంటుంది' అని నితీశ్ చెప్పాడు. ఐపీఎల్ 2024లో ఎస్‌ఆర్‌హెచ్ తరఫున నితీశ్ రెడ్డి సత్తాచాటాడు. 303 పరుగులు చేసి.. 3 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు సంపాదించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లే భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటివరకూ 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లాడిన నితీశ్.. 708 పరుగులు, 55 వికెట్లు తీశాడు.

ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు:

రోహిత్, బుమ్రా, జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్, కోహ్లీ, రాహుల్, పంత్, సర్ఫరాజ్, జురెల్, అశ్విన్, జడేజా, సిరాజ్, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్, హర్షిత్ రాణా, నితీశ్, సుందర్.

## ఎందుకు రుతురాజ్ గైక్వాడ్ కెరీర్‌తో ఆడుకుంటున్నారు

**టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్**



ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు చోటు దక్కలేదు. దాంతో సోషల్ మీడియాలో బీసీసీఐ సెలక్షన్ కమిటీపై ట్రోల్స్ వచ్చాయి. రుతురాజ్ యెల్లో జెర్సీ (చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ) వేసుకోవడం వల్లే ఎంపిక చేయలేదని కామెంట్లు చేశారు. రుతురాజ్‌ను సెలక్ట్ చేయకపోవడంపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా-ఏతో మ్యాచ్‌లకు జట్టును నడిపించే రుతురాజ్.. ప్రధాన టీమ్‌లో చోటు దక్కించుకోలేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. భారీగా పరుగులు చేసినా అవకాశం రాకపోతే ఇంకేం చేయాలి? అని ప్రశ్నించాడు. కృష్ణమాచారి శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ొ% 'భారత క్రికెట్‌లో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. మయాంక్ యాదవ్ నెట్స్‌లో కొన్ని ఓవర్ల పాటు బౌలింగ్ వేస్తున్నాడని చెప్పారు. చివరకు శివమ్ దూబె, రియాన్ పరాగ్ మాదిరిగా ఫిట్‌గా లేడని ప్రకటించారు. రుతురాజ్ గైక్వాడ్ విషయంలో ఏం చేస్తున్నారో మీకైనా తెలుసా?. అతడికి కూడా ఎందుకు ఎంపిక కావడం లేదో తెలియదు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో సెంచరీలు చేసినా టెస్టుల్లో అవకాశం రాలేదు. భారీగా పరుగులు చేసినా అవకాశం రాకపోతే ఇంకేం చేయాలి?' అని ప్రశ్నించాడు.'దేశవాళీ క్రికెట్‌లో సెంచరీలు చేసిన అభిమన్యు ఈశ్వరన్‌ను తీసుకోవడం మంచి నిర్ణయం. కానీ రుతురాజ్ గైక్వాడ్‌ను పక్కన పెట్టడంలో లాజిక్ ఏంటో సెలెక్టర్లు చెప్పాలి. ఎందుకు అతడి కెరీర్‌తో ఆడుకుంటున్నారు?. రుతురాజ్ నుంచి ఇంకేం ఆశిస్తున్నారో చెప్పాలి. మీ ప్రణాళిక ఏంటి?.. ప్రత్యర్థిపై రోజంతా హిట్టింగ్ చేయగల సత్తా ఉన్న బ్యాటర్. కానీ అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చేసరికి మీరు పక్కన పెట్టేస్తున్నారు. రుతురాజ్‌కు కేవలం రెస్టాఫ్ ఇండియా లేదా ఇండియా-ఏ తరఫున మాత్రమే అవకాశం ఇస్తారు. ఇంకెన్నాళ్లు వెయిట్ చేయిస్తారు' అని శ్రీకాంత్ అన్నాడు.




## టీ20 జట్టు కోచ్‌గా లక్ష్మణ్

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికాలో పర్యటించే భారత టీ20 జట్టుకు ప్రధాన కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నాడు. వచ్చే నెల 8,10,13,15 తేదీల్లో ఇరు జట్ల మధ్య నాలుగు టీ20ల సిరీస్ జరుగుతుంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో యువ ఆటగాళ్లు ఈ సిరీస్‌కు ఎంపికైన విషయం తెలిసిందే. మరోవైపు రోహిత్ శర్మ కెప్టెన్సీలో సీనియర్ జట్టు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు నవంబరు 10 లేదా 11న ఆస్ట్రేలియా వెళ్లాల్సి ఉంది. అదే నెల 22 నుంచి ఈ ఐదు టెస్టుల సిరీస్ జరుగుతుంది. దీంతో ప్రధాన కోచ్ గంభీర్‌కు ఇరు జట్లతో ఉండడం వీలు కాదు కాబట్టి లక్ష్మణ్‌కు యువ జట్టు బాధ్యతలు అప్పగించారు. ద్రవిడ్ హయాంలోనూ లక్ష్మణ్ పలుమార్లు కోచ్‌గా వ్యవహరించాడు. ఇక సహాయక సిబ్బందిగా సాయిరాజ్ బహుతులె, హృషికేశ్ కనిట్కర్, సుభాదీప్ ఘోష్ సఫారీ టూర్‌కు వెళ్లనున్నారు.





## చీరలో రాశి ఖన్నా.. అందమే అసూయ పడేలా..

టాలీవుడ్ హీరోయిన్ రాశీ ఖన్నా తాజాగా తన అందంతో అందరినీ ఆకట్టుకుంటూ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అయింది. పసుపు రంగు చీరలో దిగిన ఈ తాజా ఫొటో షూట్‌లో ఆమె చీరకట్టులో సంప్రదాయ సొగసుతో కనిపిస్తూ ఫ్యాన్స్‌ని అలరించింది. ఈ పిక్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన రాశీ, “నా ఔట్‌ఫిట్‌లా ప్రకాశవంతమైన దీపావళి మీకు ఉండాలని కోరుకుంటున్నా!” అంటూ సందేశాన్ని జోడించింది. రాశీ ఖన్నా తన కెరీర్‌లో ఎన్నో విభిన్న పాత్రలను పోషిస్తూ సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఈమె గతంలో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ‘ఊహలు గుసగుసలాడే’ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన రాశీ, తర్వాత ‘సుప్రీమ్,’ ‘జై లవ కుశ,’ ‘తొలిప్రేమ,’ ‘ప్రతిరోజూ పండగే’ వంటి హిట్ చిత్రాలలో నటించి తన టాలెంట్ ను చూపించింది. ఇటీవల ఆమె చేసిన ‘అరణ్మనై 4’ అనే తమిళ హారర్ కామెడీ మూవీ ఘన విజయం సాధించడంతో రాశీ ఖన్నా సక్సెస్ ట్రాక్‌లో ఉన్నట్లు ఫిల్మ్ క్రిటిక్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రస్తుతం రాశీ ఖన్నా తన చేతిలో ఉన్న మరో తెలుగు మూవీ ‘తెలుసుకదా’ కోసం కష్టపడుతోంది. జోడీగా సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి ఆమె నటిస్తోంది. ఈ సినిమాతో రాశీ టాలీవుడ్‌లో మళ్లీ ఫేమ్ సంపాదించేందుకు సిద్ధమవుతోంది. రాశీ ఖన్నా తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌తో కూడా మంచి పేరు తెచ్చుకుంది. ఆమె ధరించిన ప్రతి ఔట్‌ఫిట్‌ను సోషల్ మీడియాలో అభిమానులు తెగ ప్రశంసిస్తున్నారు. రాశీ తన ఫొటో షూట్‌లను రెగ్యులర్‌గా షేర్ చేస్తూ ఫ్యాన్స్‌తో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. లేటెస్ట్ ఫొటో షూట్ లో చీరలోని అందం పసుపు రంగుతో ఎంతో అందంగా కనిపిస్తున్నాయి. డిజైనర్ డాలీ జి స్టూడియో ఔట్‌ఫిట్‌లో ఆమె ఆకర్షణీయంగా కనిపిస్తూ అందరినీ మంత్రముగ్ధులను చేసింది.


# అలాంటి వార్తలపై నయన మండిపాటు

## అలాంటి ప్రయత్నం చేయలేదు : నయనతార

హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. “నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు” అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.

## సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన ‘ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ’ పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. “అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ ‘ఇటుక లాంటి పలకలు’ ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది” అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri
pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986